# తొర్రూరు వార్త

## చేనేత రంగాన్ని ప్రోత్సహించాలి

**మహబూబాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త**

చేనేత వస్త్రాలను ధరించి వారి కళా నైపుణ్యాన్ని, సాంస్కృతిక వారసత్వ సంపదను కాపాడే విధంగా చేనేత రంగాన్ని ప్రజలు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా స్థానిక ఐఎంఎ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వదేశీ ఉద్యమానికి గుర్తుగా 2015 న ఉండి ప్రతి సవత్సరం ఆగస్టు 7న జాతీయచేనేత దినోత్సవం జరుపుకుంటాన్నమని తెలిపారు. ఈ రంగం గురించి, ప్రాముఖ్యత గురించి తెలిసి కూడా చేనేత రంగాన్ని కాపాడుకోలేక పోతున్నామన్నారు. జిల్లాలో 350 మంది చేనేత కార్మికులు పెన్షన్ తీసుకుంటున్నారని తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలపై చర్చించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. ప్రతి సోమవారం జిల్లాలోని ప్రభుత్వ జిల్లా అధికారులు విధిగా చేనేత దుస్తులు ధరించాలని తెలపడం జరిగిందని, చేనేత వస్త్రాలు మార్కెట్‌లో సామాన్యుడికి అందుబాటులో ఉన్న ధరల్లోనే లభిస్తున్నాయన్నారు. పండుగలు, శుభ కార్యాల సందర్భంగా అందరు చేనేత వస్త్రాలు ధరించే విధంగా చూడాలన్నారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు, ప్రతినిదులు చేసిన పలు సూచనలను, సలహాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళతామన్నారు. ఈ సందర్భంగా అందరిచేత చేనేత వస్త్రాలను ధరిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అంతకుముందు రామందిరం నుండి జిల్లా సమైక్య భవనం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో చేనేత కార్మికసంఘ నాయకులు గద్దె రవి, వెంకటేశ్వర్లు, వెంకన్న, డిఆర్‌డిఓ సన్యాసయ్య, ఉద్యానవనశాఖాధికారి సూర్యనారాయణ, పశుసంవర్ధకశాఖాధికారి టి.సుధాకర్, డిఎఓ ఛత్రునాయక్, డిఇఓ అబ్దుల్‌హై, డిటిడిఓ ఎర్రయ్య, ఖుర్షీద్, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ఎస్సై ప్రిలిమినరీ పరీక్షలు : ఎస్పీ శరత్‌చంద్ర పవార్



### 3214మంది అభ్యర్థులు హాజరు

**మహబూబాబాద్, ఆగష్టు 7, ప్రభాతవార్త**

జిల్లా వా ్యప్తంగా ఎస్సై ప్రిలిమినరీ పరీక్షలు 9 సెంటర్లలో 3458మంది అభ్యర్థులు ఎస్సై పరీక్షకు ధరఖాస్తు చేసుకోగా, 3214మంది హాజరై పరీక్షలు రాసినట్లు జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ కళాశాల పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు నిర్వహిస్తున ్న బందోబస్తును పరిశీలించారు. ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ...ఎస్సై పరీక్షను మొట్టమొదటి సారిగా జిల్లాలో నిర్వహిస్తున్నందున 9 పరీక్షా కేంద్రాల వద్ద బారీ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద నోడల్ అఫీసర్‌గా అడిషనల్ ఎస్పీ యోగేష్ గౌతమ్, ఎస్సై పరీక్షల రీజినల్ కోఆర్డినేటర్ తొర్రూరు టిఎస్‌డబ్లుఅర్‌ఎస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరీక్షలు సజావుగా జరిగినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ పరీక్షల కేంద్రాల్లో హాజరైన విద్యార్థులు (1)టిఎస్‌డబ్లుఅర్‌ఎస్ మహ-బాద్ కళాశాలలో 480మందికి గాను 456 మంది అభ్యర్థులు పరీక్ష రాయగా, 26మంది గైరాజర్ అయ్యారు (2) టిఎస్‌డబ్లుఅర్‌ఎస్ తొర్రూరు 480మందికి గాను 442 మంది అభ్యర్థులు పరీక్ష రాయగా, 38 మంది గైరాజర్ అయ్యారు (3) టిఎస్‌డబ్లుఅర్‌ఎస్ ఇనుగుర్తి 480మందికి గాను 445 మంది అభ్యర్థులు పరీక్ష రాయగా, 35 మంది గైరాజర్ అయ్యారు (4) టిఎస్‌డబ్లుఅర్‌ఎస్ నర్సింహులపేట 240 మందికి గాను 222 మంది అభ్యర్థులు పరీక్ష రాయగా, 18 మంది గైరాజర్ అయ్యారు (5) టిఎస్‌డబ్లుఅర్‌ఎస్ మరిపెడ 480మందికి గాను 448 మంది అభ్యర్థులు పరీక్ష రాయగా, 32 మంది గైరాజర్ అయ్యారు (6) గాదె రుక్మారెడ్డి స్కూల్ మహ-బాద్‌లో 264మందికి గాను 248మంది హాజరై 16మంది గైరాజర్ అయ్యారు (7) మహర్షి స్కూల్ మహ-బాద్‌లో 252మందికి గాను 231 హాజరు కాగ, 21మంది గైరాజర్ అయ్యారు (8) టిటిడబ్లుఅర్‌ఎస్ మరిపెడలో 396మందికిగాను 367మంది హాజరై 29మంది గైరాజర్ అయ్యారు (9) ఏకశీల ఏంజిల్ స్కూల్ మహ-బాద్‌లో 386మందికి గాను 357మంది హాజరై 29మంది గైరాజర్ అయినట్లు తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**పెద్దవంగర, ఆగష్టు 07, ప్రభాతవార్త**

సీనియర్ ఆంధ్రప్రభ రిపోర్టర్ సదానందం కూమార్తె మౌనిక-రవితేజల వివాహానికి పాలకుర్తి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు డాక్టర్ ఎన్ సుధాకర్ రావు, పెద్దవంగర మండల జర్నలిస్టులు టీవి5 శేఖర్, భద్రయ్యచారి, సతీష్ , బాలాజీ, రామ్మూర్తి, వేణు, యాకన్న, భాస్కర్, మధు, శ్రీనివాస్, సుధాకర్, రాజు, భరత్‌లతోపాటు, తెరాస మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్ కుమార్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, మాజీ ఎంపిపి బానోతు జ్యోతివెంకన్న, నాయకులు ముత్తినేని శ్రీనివాస్, మల్లికార్జునచారి, దంతాలపల్లి ఉపేందర్, ఊషయ్య, జనార్ధన్, గురువయ్య, శంకర్‌లు ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. తోర్రూర్ శ్రీనివాస గార్డెన్‌లో ఘనంగా జరిగిన వారి వివాహానికి పలువురు తెరాస నెతలు, ఆధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**గంగారం, ఆగస్టు 7, ప్రభాతవార్త**

ఈనెల 9న నిర్వహించనున్న ఆదివాసీ దినోత ్సవాన్ని విజయవంతం చేయాలని ఆదివాసీ ఉద్యోగుల సాంస్కృతిక సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ముడిగ రాంచందర్ పిలుపునిచ్చారు. గంగారం మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ దేశాలకు ఆదివాసీలే మూలమని, అలాంటి ఆదివాసీలు నేడు అభివృద్ధికి నోచుకోక దోపిడికి గురై కనీస మానవ హక్కులు అందక అంతరించి పోతున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. ఆదివాసీలకు విద్య, వైద ్యం, ఉపాధి అవకాశాలు అందక సామాజిక రంగాలలో వెనకబడి పోతున్నారన్నారు. ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన 1/70, పెసా, అటవీ హక్కుల చట్టాలు అమలు కావడం లేదన్నారు. ఆదివాసీల హక్కుల సాధనకై ఆదివాసీ ప్రజా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు, యువజన సంఘాలు సంఘటితమై పోరాడాలని, ఇందులో భాగంగా ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సువర్ణపాక పాపారావు, ఈసం కృష్ణ, యాప బ్రహ్మయ్య, పూనెం పూర్ణచందర్, మోకాళ్ల సమ్మయ్య, జెజ్జరి లక్ష్మినర్సు, వెంకటేశ్వర్లు, మహేందర్, నర్సింహారావు పాల్గొన్నారు.



## మైత్రి ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం



**తొర్రూరు, ఆగష్టు 7, ప్రభాతవార్త**

స్నేహితుల దినోత్సవంను పురస్కరించుకుని మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా స్నేహితుల దినోత్సవం వేడుకలను నిర్వహించారు. స్నేహితులంతా ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లను కట్టుకుని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుని, స్వీట్లు పంచుకుంటూ అనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గడ్డల శ్రీనివాస్, కృపాల్, వ్యవస్థాపక అధ్యక్షులు జీనుగ విప్లవరెడ్డి, మైత్రి సొసైటీ అధ్యక్షులు వోమ సునీల్, తీగల కృష్ణారెడ్డి, సంపత్‌రెడ్డి, ప్రతినిధులు వెంకటేశ్వర్‌రెడ్డి, కృపాకర్‌రాజు, శ్యాం సుందర్‌రెడ్డి, సురేష్ కుమార్, గొట్టిముక్కుల శ్రీనివాస్‌రెడ్డి, ఉపేంద్రచారీ, జలకం శివకుమార్, కాంతల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు చేయాలి




**బయ్యారం, ఆగస్టు 7, ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ శ్రేణులు సమరశీల పోరాటాలు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. బయ్యారంలో ఆదివారం నిర్వహించిన ఆ పార్టీ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దళితులకు ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలలో భాగంగా ఇస్తామన్న మూడు ఎకరాల భూమి పంపిణి జరగలేదని, ఉప ఎన్నికల్లో గెలిచేందుకు ప్రవేశ పెట్టిన దళిత బంధు దళితులకు పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని ఆరోపించారు. ఇప్పటికైె అన్ని దళిత కుటుంబాలకు దళిత బంధు అమలు చేయాలన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న క్రమంలో జనసామాన్యం బ్రతకలేని పరిస్థితి నెలకొందన్నారు. అవినీతి, అసమర్థ ప్రభుత్వాలను గద్దె దించాల్సిన అవసరం ఉందని, ఇందు కొరకు సమరశీల పోరాటాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సారిక శ్రీను, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు నాదెండ్ల పద్మ, రాజు, స్వామి, నాగేశ్వర్‌రావు, కాంతి, బిచ్చ, చిన్ను పాల్గొన్నారు.

## దళిత బంధు యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలి

**చింతకాని, ఆగస్టు 7, ప్రభాతవార్త**

దళిత బంధు లబ్దిదారులు యూనిట్లను సద్వినియోగం చేసుకొనిఆర్ధికంగా అభివృద్ది చెందాలని జిల్లా పరిషత్ సీఈవో వింజం అప్పారావు ఆదివారం తెలిపారు. మండల పరిధిలోని తిరుమలపురం గ్రామంలో దళజత బంధు పథకంలో భాగంగా లబ్దిదారులు ఐతం మహాలక్ష్మీ కిరాణం షాపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఈవో అప్పారావు మాట్లాడుతూ..... మండలంలో ఉన్న ప్రతి దళిత బందు లబ్దిదారులు యూనిట్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తెల్లూరిశ్రీనివాసరావు, సర్పంచ్ బండి రమాదేవి, పంచాయితీ కార్యదర్శి మరీదు రాధిక, గ్రామస్తులు బండి రామారావు, గోగుల నర్సింహారావు, బల్లి చిన్నవీరయ్య, రమేష్, రాజేష్, రామకృష్ణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టేది ఎప్పుడో..?



**-ప్రజాప్రతినిధులకు బ్రిడ్జి నిర్మాణంపై ఎలాంటి పట్టింపేలేదు..!**

**-చినుకు పడితే చాలు రాకపోకలకు అంతరాయం**

**-ప్రాణాలు అరచేతిల్లో పెట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి**

**రేగొండ, ఆగస్టు 7, ప్రభాతవార్త**

కొత్తపల్లి(గోరి) మండలకేంద్రం ఏర్పాటుకు ముందు బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టాలని జంషేడ్ బేగంపేట..గత కొన్ని సంవత్సరాలుగా బ్రిడ్జి బలహీనంగా ఉంది. వర్షం పడితే బ్రిడ్జిపై నుండి అధిక నీరు ప్రయాణించడం వల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. కానీ ప్రజాప్రతినిధులు ఈరోడ్డు వైపు వెళ్తున్నారే తప్ప ఇక్కడున్నటువంటి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలనే ఆలోచన ఏరాజకీయ నాయకునికి లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్రిడ్జి ఎప్పుడూ కూలిపోతుందోనని భయాందోళనతో ప్రయాణం చేయాల్సిన పరిస్థితిని ఎదర్కోంటున్నామని ప్రయాణీకులు వాపోతున్నారు. ఇప్పటికైనా భూపాలపల్లి ఎమ్మె ల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బ్రిడ్జి నిర్మాణం పనులను చేపట్టి రాకపోకలకు అంతరాయం కలుగకుండా చూడాలని ప్రయాణీకులు వేడుకుంటున్నారు.

**-ప్రజాప్రతినిధులకు బ్రిడ్జి నిర్మాణ పనులపై పట్టింపేలేదు..**

**-పల్లబోయిన నవీన్, గోరికొత్తపల్లి**



గోరికొత్తపల్లి గ్రామం వయా ములుగు, శాయంపేట, హన్మకొండ తదితర ప్రాంతాలకు వెళ్లాలంటే మారగ్మధ్యలో జంషెడ్ బేగంపేట నుండి సుల్తాన్‌పూర్ రహదారిపై బ్రిడ్జి నిర్మాణాలు చేపడితే ఎంతటి వర్షానికైనా రాకపోకలకు అంతరాయం లేకుండా ఉంటుందని, రోడ్డుపై ప్రజాప్రతినిధులు రాకపోకలు కొనసాగించడమే కాకుండా బ్రిడ్జి నిర్మాణ పనులపై ఎలాంటి ఆలోచన లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-చినుకు పడితే చాలు రాకపోకలకు అంతరాయం**

**-శ్రీరాము శ్యామ్, నిజాంపల్లి**



చినుకుపడితే చాలు రేగొండ నుండి పరకాలకు వెళ్లాలంటే బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టలేకపోవడం వలనే రాకపోకలకు పూర్తిగా అంతరాయం కలుగుతుందని, ఏమైనా అత్యవసర సమయంలో వెళ్లాలన్న కష్ట సాధ్యమేనని, బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని, బ్రిడ్జినిర్మాణ పనులను చేపట్టాలని వ్యక్తపరిచారు.

**-భయాందోళనతో ప్రయాణించాల్సిన పరిస్థితిని ఎదుర్కోంటున్నాం..**

**-రాంబాబు, ఆటో యజమాని**



ప్రయాణికులతో బ్రిడ్జిపై వెళ్లాల్సినటువంటి పరిస్థితులలో బ్రిడ్జి దగ్గరికి రావడంతో ప్రయాణికులు భయాందోళనతో ప్రయాణించాల్సిన పరిస్థితిని ఎదర్కోంటున్నాం. బ్రిడ్జి ఎప్పుడూ కూలిపోతుందో అనే భయంతోనే ప్రయాణించాల్సిన పరిస్థితి ఉంది. కావున బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలని వేడుకుంటున్నాం.



## కరాటేలో విద్యార్థులకు గోల్డ్, సిల్వర్‌మెడల్స్

**జఫర్‌గడ్, ఆగస్టు7, ప్రభాతవార్త:**

మండలంలోని తమ్మడపల్లి(జీ) గ్రామానికిచెందిన విద్యార్థులు కరాటేలో గోల్డ్, సిల్వర్‌మెడల్స్ సాధించారని అకాడమి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్న రాజేందర్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయికరాటే టోర్నమెంట్ వరంగల్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించగా టోర్నమెంట్‌కి వివిధ రాష్ట్రాల నుంచి 800మంది క్రీడాకారుల పాల్గొన్నారని తెలిపారు. ఇందులో భాగంగా తమ్మడపల్లి (జీ) గ్రామానికిచెందిన విద్యార్థులు రిషివరుణ్ అండర్ 11సంవత్సరాల విభాగంలో గోల్డ్‌మెడల్, ఆర్.సాత్విక్ సిల్వర్ మెడల్ సాధించారన్నారు. రద్రమదేవి సెల్ఫ్‌డిఫెన్స్ అకాడమీ ఫౌండర్ లక్ష్మీరవి అకాడమీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నెపు రాజేంద్రం, జనగాం జిల్లా ప్రెసిడెంట్ గుజ్జరి స్వరూపరాజు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, గ్రామస్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎస్ఐ ప్రిలిమినరీ పరీక్ష

**భూపాలపల్లి, ఆగస్టు07, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఎస్ఐ ప్రిలిమినరీ రాత పరీక్ష ఎలాంటి అవాంతరాలు జరుగకుండా ప్రశాంతంగా ముగిసాయి. జిల్లా కేంద్రంలోని ఐదు పరీక్షా కేంద్రాలలో 1389 మంది అభ్యర్థులు ఈ వ్రాత పరీక్షకు హాజరు కాగా 103 మంది మాత్రమే గైర్హాజర్ అయ్యారు. కాగా పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి పరిశీలించారు. జిల్లాలో తొలిసారి పరీక్షలు జరిగినందున ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా నిర్వహించామని, ఈ పరీక్షల నిర్వహణ కోసం శ్రమించిన వారికి నోడల్ అధికారి అడిషినల్ ఎస్పీ శ్రీనివాసులు, రిజినల్ కో ఆర్డినేటర్ ఎంఎస్ మూర్తి, ఇతర అధికారులకు ఎస్పీ సురేందర్‌రెడ్డి అభినందించారు.

## దేశానికి దళిత బందు పథకం ఆదర్శం

**ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

పరకాల, ఆగస్టు 7, ప్రభాతవార్త

దళిత బందు పథకం దేశానికే ఆదర్శమని పరకాల శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు. పరకాల పట్టణంలో దళిత కాలనికి చెందిన స్వామిదాస్‌కు దళితబందు ద్వారా లబ్ధిదారులకు ఎంపికైన పది లక్షల వ్యయంతో కిరాణ దుకాణం మంజూరి కావడంతో ఈ యూనిట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా నేడు తెలంగాణ ప్రాంతంలో సీఎం కేసిఆర్ దళితుల కోసం దళితబందు పథకం ప్రవేశపెట్టారని అన్నారు. దళితులను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే గత ప్రభుత్వాలు ఉపయోగించుకున్నారని వారికి ఎలాంటి పథకాన్ని ప్రవేశపెట్టి అభివృద్ధి కొరకు ఎలాంటి కృషి చేయలేదన్నారు. ప్రపంచంలో ఏ ప్రధాన మంత్రికి, ఏ ముఖ్యమంత్రికి రాని ఆలోచన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసిఆర్‌కు వచ్చిందన్నారు. దళితులను కూడా ఆర్థికంగా ఎదగాలని దళితబందు పథకానికి శ్రీకారం చుట్టి దళితులు ఆర్థికంగా ఎదగాలి. దళితులు కూడా నలుగురికి ఉపాధి కల్పించే విధంగా ఉండాలని దళితులు గతంలో ఓట్లు వేసే యంత్రాలుగా ఉపయోగించుకున్నారే తప్పా వారికి ఏమాత్రం కూడా ఇలాంటి ఆర్థిక సంబందించిన పథకాలను కాని ప్రయోజనాలను కాని పెట్టలేదని తెలిపారు. దళితులు కూడా ఆత్మదైర్యంతో బ్రతికేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా నిలిచిన నాయకుడు సీఎం కేసిఆర్ అని అన్నారు. దళితబందు పథకంలో లబ్ధిపొందిన లబ్ధిదారులు నలుగురికి ఉపాధి కల్పించే విధంగా ఎదిగి భవిష్యత్‌లో ప్రతి ఒక్కరు ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎల్లాయిగూడెంలో ఘనంగా పోచమ్మ బోనాలు

**చెన్నారావుపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త**

మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో పోచమ్మతల్లి బోనాల వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. శ్రావణమాసాన్ని పురస్కరించుకొని గ్రామంలోని పోచమ్మతల్లి ఆలయం వద గ్రామ పంచాయతీ తగు ఏర్పాట్లు చేపట్టింది. ఈ మేరకు విశ్వబ్రాహ్మణ సంఘం కుల పెద్దలు మంచోజు పెద్ద వెంకన్న, మంచోజు శ్రీమన్నారాయణ, మంచోజు వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో ఈ వేడుకలు చేపట్టారు. మహిళలంతా పిల్లా పాపలతో తరలివెళ్లి పోచమ్మతల్లికి బోనాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. పిల్లా పాపలతో కుటుంబ సభ్యులంతా చల్లంగా ఉండాలని వేడుకున్నారు. వీరితో పాటే రమణాచారి, జగన్, పద్మశాలి సంఘం బాధ్యుడు చిప్ప లక్ష్మణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం చేనేతలపై జీఎస్‌టీని వెంటనే తొలగించాలి



**-రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి దయాకర్‌రావు**

**పాలకుర్తి, ఆగస్టు7, ప్రభాతవార్త:**

కేంద్రప్రభుత్వం చేనేతలపై విధించిన జీఎస్‌టీని వెంటనే తొలగించాలని, ఇటీవల కేంద్రంపెంచిన జీఎస్‌టీతో సామాన్య ప్రజలతోపాటు రెక్కాడితే డొక్కాడని చేనేతకార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలోని గుడివాడ చౌరస్తా నుంచి రాజీవ్‌గాంధీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగాఆయన హాజరై మాట్లాడుతూ తెలంగాణను చూసి కేంద్రం తెలివి తెచ్చుకోవాలని, సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడ లేని విధంగా సమగ్రంగా చేనేత కార్మికులను అభివృద్ధి పరిచేవిధంగా అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. చేనేతలను ఆదుకోవడానికి రాష్ట్రం తరహా సమగ్ర అభివృద్ధి పథకాలను అమలు చేయాలని, మానవాళికి సంస్కృతిని నేర్పిన చేనేతలను విస్మరిస్తే చరిత్ర క్షమించదని అన్నారు. త్వరలోనే వరంగల్, సిరిసిల్లలో టెక్స్‌టైల్ పార్క్‌లు ఏర్పాటు కానున్నాయని, కొడకండ్లలో మినీ టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చేనేత కార్మికులు సత్తయ్య, రచ్చకృష్ణమూర్తి, సారయ్య, రమేష్, పోపా జిల్లా కార్యదర్శి చిదురాల ఎల్లయ్య, డాక్టర్ మేడారపు సుధాకర్, చిలకమారి వెంకటేశ్వర్లు, పోగు శ్రీనివాస్, మాచర్ల పుల్లయ్య, బిర్రు సోమేశ్వర్, మాజీ ఎంపీటీసీ చిదురాల ధనుంజయ, చేనేత కార్మికులు సోమేశ్వర్, సుధాకర్, సుదర్శన్, చిదురాల మార్కండేయ, దేవసాని కృపాకర్, జడ్పీటీసీ శ్రీనివాసరావు, తెరాస మండలపార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్‌కుమార్, జడ్పీ కోఆప్షన్ సభ్యులు మదార్, బైరు భార్గవ్, సర్వర్‌ఖాన్, ఎల్లయ్య పాల్గొన్నారు.